# వాహిని

మత్తుగా ఒళ్ళు విరుచుకుంటూ లేచి కూర్చుంది నిర్మల. అర్థరాత్రి దాటింది. నలిగిన దిండు, రాత్రి చదివిన సెక్సు పుస్తకము, చల్లని వెన్నెల వయసును వెక్కిరిస్తుంటే నైటీని సరిచేసుకుంటూ బయటకు వచ్చింది నిర్మల.

సిటీ మత్తుగా నిద్రపోతుంది. పేరుకున్న నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ తోటలోని చెట్లు ఊగుతున్న సవ్వడి. దగ్గర్లో ఉన్న చెరువులోని కలువలు చంద్రుడ్ని పరామర్శిస్తున్నాయ్. మల్లెపందిరి నుండి మలయ మారుతం మత్తుగా కదులుతుంది.

అడుగులో అడుగువేస్తూ తోటలోకి నడిచింది నిర్మల. వెన్నెల్లో తడిసిన మందారపూలు వెచ్చగా ముడుచుకు పడుకున్న తోటమాలిపై రాలి, పక్కనే కుప్పలుగా పడుతుంటే విరిసి ఊహల దొంతర్లు కదిలాయేమో నిర్మలలో— మందార పూలను దోసిల్లుగా అతడిపై కుమ్మరించడం మొదలెట్టింది.

కడపలోపలి నుండి కాలుతీస్తే కారులో పెట్టే సంపన్నుల బిడ్డ నిర్మల. ఇంటర్ తప్పగానే ఒంటరిదయింది.

నిర్మల తల్లిదండ్రులకు చాదస్తం ఎక్కువ.పిల్లలకి స్వేచ్ఛనిస్తే చెడిపోతారని వారి అభిప్రాయం. అందుకే నిర్మలకు నిర్బంధం ఎక్కువ.

కాలేజి రోజుల్లో ఎక్కువగా స్వేచ్ఛ ఉండేది. కారులోనే వెళ్ళడం, కారులోనే రావడం, ఐదు నిమిషాలు లేటైనా ఇంట్లో కోపగించుకోవడం జరిగినా కాలేజిలోఉన్నంతసేపు ఫ్రెండ్స్‌తో హాయిగా ఉండేది. ఇంట్లోకి రాగానే కాలేజి టైం ఎప్పుడవుతుందా అని ఎదురు చూసేది.

ఆకాస్త స్వేచ్ఛ కూడా లేదిప్పుడు. ఫ్రెండ్స్‌ని కలవాలన్నా ఫోన్‌లోనే! సినిమాకు వెళ్తే అమ్మతోడుగా రావడం, బయటకు కాలు పెడితే చాలు— నాన్న అభ్యంతరం చెప్పడం— ఇలా ఒంటరి ప్రపంచంలో అలవాటు పడేందుకు నవలల్ని చదవడం మొదలెట్టింది. అవి అంతగా రుచించలేదు. నేరుగా ఆమె దృష్టి సెక్స్ పత్రికలపైకి, సెక్స్ పుస్తకాలపైకి మళ్ళింది. రోజుకో పత్రికో, పుస్తకమో చదవడం అలవాటు చేసుకుంది.

ఎవరికీ తెలీకుండా తోటమాలి ద్వారా పుస్తకాల్ని, పత్రికల్ని తెప్పించుకునేది. ఒంటరితనానికి తోడుగా తుంటరి వయసు. ఈ రెండింటికి తోడుగా సెక్స్‌పుస్తకాలు!అప్పుడు ఆమెకు తోడైన ఏకైక నేస్తం తోటమాలి! బుద్ధుడు పుట్టిన రోజున పుట్టినట్టున్నాడు. అమాయకత్వంతో పాటు భయం కూడా ఎక్కువే!

తోటమాలిని తట్టిలేపింది నిర్మల. లేస్తూనే ఆమెవైపు భయం భయంగా చూసాడు మాలి. మత్తుగా ఒళ్ళు విరుచుకుంటూ తనవెంట రమ్మని సైగ చేస్తుంటే అయోమయంలో పడ్డాడు తోటమాలి. ఆమె కళ్ళు కామంతో మూసుకుపోయాయని అతడికేం తెలుసు...? ఆశ్చర్యంగా అడిగాడు మిటకరిస్తూ చూస్తూ.

"ఎక్కడికమ్మగోరు...?"

"ష్ ష్ ష్..." అంటూ అతడి నోరు మూసింది నిర్మల. కాదు కాదు కౌగిలించుకుంది.

"రేయ్ ... కాళ్ళు లాగుతున్నాయ్. కాళ్ళు పట్టాలి" పారిపోతాడన్న భయం కాబోలు. అజ్ఞాపిస్తున్నట్లుగా అంది.

బయపడిపోయాడు మాలి. వెళ్ళకూడదన్న ఆలోచన కలిగినా ఏమంటుందోనన్న భయం! అతడు సందేహిస్తున్నట్టు గ్రహించిన నిర్మలకి ఏ విధంగా భయపెట్టాలో బాగా తెలుసు.

"రేయ్ ... తల తిక్కగా ఉందా...? కాళ్ళు పట్టమంటుంటే" గద్దించింది నిర్మల. చెమటలు పట్టాయ్ తోటమాలికి. ఎదురు మాట్లాడితే ఏం చేస్తుందోనన్న భయం అతడిని ఆమె వెంట నడిపించింది.

బెడ్‌పై వెల్లకిలా పడుకుంది నిర్మల. భయం భయంగా కాళ్ళు పడుతున్నాడు మాలి.

"హా... గట్టిగా... ఇంకాగట్టిగా" మత్తుగా పలవరిస్తుంది నిర్మల.

టక్కున ఆగిపోయాడు తోటమాలి. ఆమె పలవరింతకు కాదు— వివస్త్రగా మారినందుకు. భయంతో దూరంగా జరిగాడు. బట్టల్ని దూరంగా విసిరేస్తూ విలిపిగా నవ్వింది నిర్మల.

పసిడి చాయను పొదిగిన మేనిరంగు, బోర్లించిన కలశాల్లా ఉన్న స్తనద్వయం, సుడిగుండం లాంటి నాభి... ఇవేవీ అతడి చూపుకు ఆనడం లేదు. అతడిలో ఉన్నదల్లా భయం! భయం! భయం!

ఎంతవేగంగా వెనక్కి తిరిగాడో అంతకంటే వేగంగా బయటకు నడుస్తున్నప్పుడుగాని అర్థం చేసుకోలేకపోయింది నిర్మల— తన నగ్న సౌందర్యం అతడిలో ఏమాత్రం చలనాన్ని కలిగించలేదని.

అవమానంతోపాటు రోషం కూడా ఉప్పొంగింది. అతడికంటే వేగంగా లేచి చేయిని అందుకుంది. సామ,దాన, భేద, దండోపాయల్లో ఏదెప్పుడు ప్రయోగించాలో ఆమెకు బాగా తెలుసు.

"అరెయ్ .... నే చెప్పినట్టు వింటే నీవు అడిగినంత డబ్బు ఇస్తాను. ఏమాత్రం అల్లరి చేసినా నాన్నగారితో చెప్పి ఉద్యోగం లోంచి తీసేయిస్తాను" బెదిరించింది నిర్మల.

"ఒద్దమ్మగోరూ! నన్ను విడిచిపెట్టండి. నేను వెళ్ళిపోతాను" గింజుకుంటున్నాడు మాలి. కళ్ళు గప్పిన కామం కదలనిస్తేనా...? అతడిని బెడ్‌పైకి లాగింది నిర్మల. అతడి నల్లటి శరీరం, మొటిమలు నిండిన మొహం... ఇవేవీ ఆమెకు వికారంగా తోచడంలేదు. ముద్దులతో మొహాన్ని నింపేస్తుంది.

వేష్టలుడిగిన తోటమాలి వెర్రిచూపులు చూస్తుంటే అతడిని నలిపేస్తూ— తను నలిగిపోతూ మైకంలో మునిగిపోయింది నిర్మల.

ఆమె ఇస్తానన్న డబ్బు కాదుగాని— భార్యాపిల్లలు గుర్తొచ్చి మౌనంగా ఉండిపోయాడు తోటమాలి. ఈ ఉద్యోగం పోతే బ్రతకడం కష్టమేగా మరి!

కొండ చిలువను మెరుపు తీగ అల్లుకున్నట్టు — కోర్కెలు చెలరేగిపోతుంటే ఉన్మాదిలా ప్రవర్తిస్తోంది నిర్మల.

సరిగ్గా అప్పుడే అడుగుల చప్పుడు!

పి. అశోక్ కుమార్

నిర్మల పూర్తిగా తేరుకోనేలేదు— అడుగుల చప్పుడు పూర్తిగా దగ్గరయింది.

మైగాడ్... ఈ వేళలో గదిలోకివెవరొస్తారు అమ్మా నాన్నలు తప్ప! ఇపుడెలా...? ఏం చేయాలి...? ఎలా తప్పించుకోవాలి....? అమ్మ వస్తే ఫరవాలేదు కాని నాన్నవస్తే...? తలెత్తుకొని ఎలా తిరిగేది...? ఏం సమాధానం చెప్పేది...?

## రవీనా సెక్స్ దృశ్యాలు



నేను సెక్సీగా నటించను అని సూత్రాలు వల్లించిన రవీనాటాండన్ ఇపుడు 'దివ్యశక్తి' చిత్రంలో ఫుల్ సెక్సీగా తనను తాను ఎక్స్‌పోజ్ చేసుకుంది. "నహి నహి కభీ నహీ..." అనే పాటలో "సంగ్ సంగ్ చలొంగే మై..." అనే పాటలో రవీనా తడిసిన బట్టల్లో దర్శనమిచ్చి ప్రేక్షకుల మతులు పోగొట్టేంత సెక్సీగా నటించింది. అజయ్ దేవగన్‌ని ఈ పాటల్లో మోహావేశంతో కౌగిలించుకుంటూ నటించింది.

ఎన్ని సూత్రాలు వల్లిస్తే ఎం. చివరాఖరికి సెక్సీగా నటించడానికి తప్పలేదు కదా!

అడుగుల చప్పుడు ఇంకా దగ్గరయింది. ఆలోచించే వ్యవధి కూడా లేదు. తొందరగా లేచి ఒంటిపై చీరను కప్పుకుంది నిర్మల. వాస్తవాన్ని పూర్తిగా జీర్ణించుకోలేని స్థితిలో ఉన్న తోటమాలి బెడ్‌పై నుండి లేవనైనా లేదు— ఊహించని పరిణామం

గుమ్మంలో రాంమూర్తి— నిర్మల తండ్రి.

అతడి కళ్లు నిప్పులు చెరుగుతున్నాయి. నిర్మలకైతే వెన్నులో చలి మొదలైంది.

ఎన్నో కట్టుబాట్లతో పెంచిన తండ్రి తనను ఈ స్థితిలో చూసాక చంపివేయక ఊరకుంటాడా...? అన్న ఆలోచన ఆమెను ఆలోచింపజేసింది.

తండ్రి కోపం తెలుసు. కోపంలో ఏం చేస్తాడో కూడా తెలుసు. అరక్షణంలో తండ్రిని చేరింది.

"డాడీ... నన్ను వీడు... నోరునొక్కి... బలవంతంగా..." ఇక చెప్పలేదు. అతడి గుండెలపై బడి బావురుమంది నిర్మల.

అంతే!

రాంమూర్తి చేతిలో ప్రత్యక్షమైన రివాల్వర్ రెండుసార్లు నిప్పులు కక్కింది. వాస్తవాన్ని చెప్పాలని తెరిచిన నోరు ఓ ఆర్తనాదంతో మూతపడింది. చిక్కటి రక్తంతో బెడ్ తడిసిపోయింది.

పూర్తిగా తెల్లవారనేలేదు— శవం మాయమైంది. ఏ ఆనవాల్లు కూడా లేవు. చెరువుగట్టున పాతిపెట్టబడిన మాలి శవం మట్టిలో కలిసింది. అక్కడే ఓ కలువ మొక్క మొలిచి పువ్వును పూచింది. ఆ పువ్వు రాత్రిపూట వికసిస్తూ నిర్మలను ప్రశ్నిస్తూనే ఉంటుంది.

ఎక్కడో దూరాన ఉన్న తోటమాలి భార్యా పిల్లలు అతడి రాకకొరకు నిరీక్షిస్తూనే ఉంటారు!

